# క్రీస్తులో ఉండడమంటే అర్థమేమి?

భూమిమీద క్రైస్తవుడైయుండడం అత్యధికమైన ఘనతగా ఉంది. పౌలు క్రైస్తవుడై ఉన్నందుకు సంతోషించాడు (అపొ. 26:28, 29). ఆ నామమును బట్టి దేవుని మహిమపరచాలని పేతురు మనకు బుద్ధి చెప్పాడు (1 పేతురు 4:16).

క్రైస్తవుడు అనే దానికి సరళమైన, చిన్న నిర్వచనం యివ్వడానికి నేను పిలువ బడినట్లయితే, "క్రీస్తులోనున్న వ్యక్తి" అని నేనంటాను. క్రీస్తుకు వెలుపల ఉండడానికి వ్యతిరేకంగా, క్రీస్తులో ఉండడమంటే ఏమో గుర్తించడంచేత క్రైస్తవుడైయుండడం ఎంత గొప్పో మనం గ్రహించుకోగలం.

## క్రీస్తుకు వెలుపల ఉండడం అంటే ఏమి

ఎఫెసీయులు పాపములతో మృతులై ఉండగా, వారి వర్ణనను ఎఫెసీ. 2 యిస్తుంది (1, 2 వచనాలు).

(1) ఆ కాలమందు వారు దేవుడు లేనివారైయున్నారు (12 వ.); పరలోకంలో వారికి తండ్రిలేడు. దేవుడు మనకు గొప్ప పరలోకపు తండ్రియైయుండడం షరత్తులతో కూడినదై ఉంది (2 కొరింథీ. 6:17, 18).

(2) వారు క్రీస్తు లేనివారైయున్నారు (12 వ.), వారికి ఏ ప్రధాన యాజకుడూ లేడు, ప్రార్థించడానికి వారికి దేవుడే లేడు, తన ద్వారా చేయడానికి వారికి క్రీస్తు లేడు. దేవుని వద్దకు వెళ్లడానికి క్రీస్తే మార్గం. గనుక, క్రీస్తు లేనివాడు ప్రార్థనయందు పరలోకపు సింహాసనాన్ని సమీపించలేడు.

(3) "ఆయనయే మన సమాధాన కారకుడైయున్నందున" (14 వ.) వారు ఆ సమాధానం లేనివారై యున్నారు.

(4) వారికి నిరీక్షణలేదు (12 వ.).

(5) (ఆత్మ సంబంధమైన) ఇశ్రాయేలు సహ పౌరత్వంనుండి మినహాయించబడినవారై యున్నారు (12 వ.).

(6) అపరాధములవలనను పాపములవలనను వారు చచ్చినవారై యున్నారు (1 వ.).

క్రీస్తునందు లేకపోవడం దుష్టునియందు ఉండడమే ఔతుంది (1 యోహాను 5:19,

20). దుష్టునియందు ఉండడమంటే, వాని రాజ్యంలోను, వాని అధికారంలోను ఉండడమనే అర్థం. "క్రీస్తునందు", "దుష్టునియందు" అనేవి సాధ్యమైన రెండు ఆత్మ సంబంధమైన బాంధవ్యాలను సూచిస్తున్నాయి. ఈ రెండింటికి మధ్యస్థమేదియు లేదు: ఒక వ్యక్తి క్రీస్తునందైనా ఉండాలి, లేదా దుష్టునియందైనా ఉండాలి. మనం మాట్లాడుతున్నది బాధ్యత గల జనులను గూర్చి అనుకో.

## క్రీస్తునందు ఉండడమంటే అర్థమేమి?

క్రీస్తునందున్నవారు దేవుని కలిగియున్నారు ఎందుకంటే, క్రీస్తు శరీరమందు మన మాయనతో సమాధానపరచబడినవారమై ఉన్నాము (ఎఫెసీ. 2:16). అంత మాత్రమే కాదు, క్రైస్తవులైనవారికి క్రీస్తు ప్రధాన యాజకుడైయున్నాడు. ప్రార్థన అనేది క్రీస్తునందున్న వ్యక్తి అనుభవించే గొప్ప దీవెనయై ఉంది.

క్రీస్తులో మనం అనుభవించేది ప్రార్థన అనే ఒక దీవెన మాత్రమే కాదు. ఆయనయందు ఆత్మ సంబంధమైన ఆశీర్వాదములన్నియు ఉన్నట్టు పౌలు ప్రకటించాడు (ఎఫెసీ. 1:3). వాటినన్నిటిని యిక్కడ మనం పేర్కొనలేం, కాని వాటిలో విమోచన (ఎఫెసీ. 1:7), క్రొత్త సృష్టిగా చేయబడడం (2 కొరింథీ. 5:17), సమాధానపరచబడడం (ఎఫెసీ. 2:16) నిత్యజీవం అనేవి ఉన్నాయి (1 యోహాను 5:11).

## క్రీస్తులోనికి ఒకడు ఎలా ప్రవేశిస్తాడు

క్రీస్తుకు వెలుపల ఉండడం అంటే ఏమో, క్రీస్తునందుడడమంటే ఏమో ఒక వ్యక్తి బోధింపబడిన తరువాత, "క్రీస్తులోనికి ప్రవేశించాలంటే నేనేమి చేయాలి?" అని అతడు తక్షణమే అంటే, వెనువెంటనే అడగాలి. ఆ ప్రశ్నకు జవాబు రెండు లేఖన భాగాల్లో కన్పిస్తాయి:

> క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? (రోమా 6:3).
>
> క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు (గలతీ. 3:27).

మనము "క్రీస్తులోనికి" బాప్తిస్మం పొందియున్నామని ఈ లేఖనాలు బోధిస్తున్నాయి. దానిని తమయందు అవి గుప్తం చేయలేదు; దానిని అవి ప్రకటిస్తున్నాయి! క్రీస్తులోనికి ప్రవేశించే ఒకే మార్గం – ఆయనలోనికి బాప్తిస్మం పొందడమే.

ఒక వ్యక్తి బాప్తిస్మం పొందక ముందు, అతడు క్రీస్తుకు వెలుపలనే ఉన్నాడు. ఒకడు క్రీసులోనికి బాప్తిస్మం పొందినప్పుడు, అతడు క్రీస్తులో ఉన్నాడు. అతడు బాప్తిస్మం పొందక ముందే తన జీవితాన్ని, హృదయాన్ని సిద్ధపరచుకోవలసినవాడై యుంటాడనుకో, అతడు మారుమనస్సు పొందిన విశ్వాసియై యుండాలి (మార్కు 16:16; అపొ. 2:38).

మారుమనస్సు పొందిన విశ్వాసి మాత్రమే లేఖనానుసారముగా బాప్తిస్మం పొందగలడు. పాపక్షమాపణ కొరకు మారుమనస్సు పొందిన విశ్వాసి బాప్తిస్మమందు పాతిపెట్టబడినప్పుడు, అతడు క్రీస్తులోనికి ప్రవేశించినవాడైయుంటాడు.

## క్రీస్తునందు ఒకడు ఎలా జీవిస్తాడు

క్రైస్తవుని జీవితము మరియు మరణం అనే వాటిని మూడు పద సముదాయాలు సంక్షేపిస్తాయి. నీవు వీటిని గూర్చి ఆలోచిస్తుండగా, యివి నీ జీవితాన్ని వర్ణిస్తున్నాయేమో నిన్ను నీవే ప్రశ్నించుకో.

(1) **"క్రీస్తులోనికి రావడం."** ఇది మనం యింతకు ముందుగానే చర్చించిన మార్పు. మారుమనస్సు పొందిన విశ్వాసి బాప్తిస్మానికి లోబడినప్పుడు, క్రీస్తుకు వెలుపలనుండి క్రీస్తులోనికి ప్రవేశిస్తాడు.

(2) **"క్రీస్తునందు నిలిచియుండడం."** ప్రారంభమైనంత మాత్రానే సరిపోదు. "నా యందు నిలిచియుండనియెడల అతడు ... బయట పారవేయబడును" అని ప్రభువు సూచించాడు (యోహాను 15:6). ఫలించుతూ దేవుని ఆనందింపజేయడానికి గాను, మన జీవితాంతమువరకు గాని లేక కాలాంతమువరకు గాని నమ్మకంగా ఉండాలి.

(3) **"ప్రభువునందు మృతిపొందడం"** "ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులు" (ప్రకటన 14:13). "యేసునందు నిద్రించినవారిని దేవుడాయనతో కూడ వెంటబెట్టుకొని వచ్చును" (1 థెస్స. 4:14). క్రీస్తునందు మృతిపొందడానికి మొదట మనం క్రీస్తులోనికి ప్రవేశించాలి, నమ్మకంగాను సమర్పణతోను మనం నిలిచియుండాలి.

## ముగింపు

ఎవడు క్రైస్తవుడైయుండి క్రీస్తులో ఉన్న ఆశీర్వాదాలను అనుభవించకుండ ఉండ గోరతాడు? క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రతుకనుద్దేశించువారందరు హింస పొందుదురు అనేది వాస్తవం (2 తిమోతి 3:12), అయితే దేవుని వాక్యమందు కన్పించే మహిమా యుక్తమైన వాగ్దానాల ఎదుట ఈ అల్పమైన సంగతులను మనం మరచిపోతాం (1 యోహాను 5:11; ప్రకటన 14:13). "మనయెడల ప్రత్యక్షము కాబోవు మహిమయెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాను" (రోమా 8:18).